
ఖానాపూర్‌లో ఐపీసీ కార్యాలయం కొనసాగుతున్న అగ్నిమాపక కార్యాలయం

అగ్నిమాపక శాఖలో..
అన్నీ సమస్యలే..!


భైంసా అగ్ని మాపక కేంద్రం ఇదే..



పురాతన భవనంలో కొనసాగుతున్న నిర్మల్ అగ్ని మాపక కార్యాలయం

- జిల్లావ్యాప్తంగా పలు విభాగాల్లో వెక్కిరిస్తున్న ఖాళీలు
- ఖానాపూర్‌లో కరువైన సొంత భవనం
- అరకొర సౌకర్యాల నడుమ కేంద్రాల నిర్వహణ
- ముథోల్, బాసర, కుభీర్‌లలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుపై ముందుకు కదలని ఫైళ్లు
- జిల్లాలో మూడు ఫైర్ స్టేషన్లు ఉండగా మరో మూడు ఫైర్‌స్టేషన్ల కోసం డిమాండ్
- బాసర, ముథోల్, కుభీర్‌లలో ఫైర్‌స్టేషన్ల ఏర్పాటు కోసం జిల్లా అధికారులను నివేదిక కోరిన ప్రభుత్వం

ఖానాపూర్, మే11(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కడ చిన్న నిప్పు రవ్వ పడినా అగ్ని రాజుకొని పెద్ద ఎత్తున జ్వాలలు ఎగిసిపడి కళ్ల ముందే తగలబడేలా ఎండలు మండిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో తలెత్తే అగ్ని ప్రమాదాల నుంచి ప్రజల ప్రాణాలు, ఆస్తుల ను రక్షించడంలో అగ్నిమాపక యంత్రాలది ఎంతో కీలక పాత్రగా మారింది. ఇంతటి ప్రాముఖ్యత కలిగి ఉన్న అగ్నిమాపక శాఖ ప్రస్తుతం అవస్థలతో కొట్టుమిట్టాడుతోంది. ఎక్కడ అగ్నిప్రమాదాలు తలెత్తినా క్షణాల వ్యవధిలోనే ప్రమాదాల తీవ్రతను తగ్గించి ప్రజల ధన, ప్రాణాలను కాపాడడంలో కీలకంగా వ్యవహరించే అగ్ని మాపక శాఖపై పాలకులు శ్రద్ధ పెట్టాలనే అభిప్రాయాలు ప్రజల నుంచి వ్యక్తం అవుతున్నాయి. జిల్లావ్యాప్తంగా అగ్నిమాపక శాఖలో పలు విభాగాలలో ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. జిల్లాలో ప్రస్తుతం మూడు అగ్నిమాపక కేంద్రాలు ఉండగా రెండింటికీ మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. మరొక దాన్ని అద్దె రహిత భవనంలో కొనసాగిస్తున్నారు. సొంత భవనాలు ఉన్నచోట్ల సైతం పాత భవనాలు కావడంతో కాస్త ఇబ్బందులు తలెత్తుతున్నట్లు అగ్నిమాపక శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది చెబుతున్నారు. జిల్లాలో నిర్మల్, భైంసా, ఖానాపూర్‌లలో మాత్రమే అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయి. దీంతో జిల్లాలోని మరికొన్ని చోట్ల నూతనంగా అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయాలని గతకొద్ది రోజులుగా డిమాండ్లు జోరుగా ఉన్నాయి.

వెక్కిరిస్తున్న ఖాళీల కొరత

జిల్లాలో నిర్మల్, ఖానాపూర్, ముథోల్ మూడు నియోజకవర్గాల్లో మూడు అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయి. నిర్మల్ జిల్లాకేంద్రంతో పాటు ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో, భైంసా పట్టణంలో ఫైర్‌స్టేషన్లు ఉండగా ఈ మూడు ఫైర్ స్టేషన్లలో పలువిభాగాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. జిల్లాలోని మూడు ఫైర్‌స్టేషన్లకు గాను నిర్మల్, భైంసా ఫైర్ స్టేషన్లకు ఫైర్ అధికారి ఉండగా ఖానాపూర్ ఫైర్ అధికారి పోస్ట్ ఖాళీగా ఉండడంతో ఇన్‌చార్జ్ ఫైర్ అధికారితో నెట్టుకొస్తున్నారు. జిల్లాలో 9మంది డ్రైవర్లు ఉండాల్సి ఉండగా భైంసాలో ఒక డ్రైవర్ పోస్ట్ ఖాళీగా ఉంది. జిల్లావ్యాప్తంగా మూడు ఫైర్ స్టేషన్లలో కలిపి 30 మంది ఫైర్ మెన్స్ పోస్టులు ఉండగా ప్రస్తుతం 19మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఇంకా 11 ఫైర్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మూడు స్టేషన్లకు మూడు ఫైర్‌ఇంజన్లు, రెండు మిస్ట్ బుల్లెట్స్ ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో అత్యంత కీలకమైన అగ్నిమాపక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్స్ వినిపిస్తున్నాయి.

ఖానాపూర్‌లో కరువైన సొంత భవనం

ఎన్నో ఏళ్ల చిరకాల వాంఛ అయిన ఖానాపూర్‌లో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు 2018లో జరిగినప్పటికీ గత ఏడు సంవత్సరాలుగా ఫైర్‌స్టేషన్‌కు సొంత భవనం కలగానే మారింది. ఖానాపూర్ ఫైర్‌స్టేషన్ ఏర్పాటు కోసం పట్టణ శివారులోని ప్రభుత్వ భూమిలో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించారు. సదరు స్థలంలో కొంతమంది నిరుపేదలు గుడిసెలు వేసుకునే ప్రయత్నం చేయగా అగ్నిమాపకశాఖ అధికారులు ఆ గుడిసెలను తీయించారు. అగ్నిమాపకశాఖ కార్యాలయం ఏర్పాటు కోసం కేటాయించిన స్థలం అన్యాక్రాంతం కాకుండా ఉండాలంటే ఆ స్థలంలోనే వెంటనే అగ్నిమాపక కార్యాలయ భవనాన్ని నిర్మించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గతనెలలో 15వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి ఖానాపూర్‌లో అగ్నిమాపక కార్యాలయ నిర్మాణం కోసం రూ.2కోట్లు మంజూరు అయినట్లు అధికారులు చెబుతున్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయంటున్నారు.

మరో మూడు స్టేషన్ల కోసం పెరుగుతున్న డిమాండ్...

నిర్మల్ జిల్లాలో నిర్మల్, ఖానాపూర్, భైంసాలలో ప్రస్తుతం ఫైర్ స్టేషన్లు ఉన్నాయి. వీటితోపాటు జిల్లావ్యాప్తంగా మరో మూడు ఫైర్‌స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రజల నుంచి పలు డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. బాసర, ముథోల్, కుబీర్‌లలో ఫైర్‌స్టేషన్లను ఏర్పాటు చేయాలని స్థానికుల నుంచి జోరుగా డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలచారి సైతం ఈ ప్రాంతంలో మూడు అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వాన్ని కోరినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ మూడుప్రాంతాల్లో ఫైర్‌స్టేషన్‌లు ఏర్పాటుపై త్వరితగతిన నివేదికను పంపాలని తెలంగాణ ప్రభుత్వం జిల్లా అధికారులను కోరినట్లు స్థానిక అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో ముథోల్, బాసర, కుబీర్‌లలో ఫైర్‌స్టేషన్‌లు ఏర్పాటుపై నివేదికను సిద్ధం చేసి త్వరలోనే ప్రభుత్వానికి పంపనున్నట్లు జిల్లా అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. జిల్లాలో అగ్నిమాపక శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి మరో మూడు అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేసి ఖానాపూర్‌కు నూతన భవనాన్ని త్వరగా నిర్మాణం చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

నూతన అగ్ని మాపక కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వానికి నివేదిక పంపుతాం

- డి. ప్రభాకర్, జిల్లా అగ్ని మాపక అధికారి, నిర్మల్

నిర్మల్ జిల్లాలో మరో మూడు అగ్ని మాపక కేంద్రాల ఏర్పాటుపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కోరింది. త్వరలోనే ముథోల్, బాసర, కుబీర్‌లలో ఫైర్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలని స్థానికుల నుంచి కూడా వస్తున్న డిమాండ్లపై ప్రభుత్వానికి నివేదిక పంపుతాం. ఖా నాపూర్‌లో అగ్నిమాపక కార్యాలయం సొంత భవనం నిర్మాణానికి 15వ ఫైనాన్స్ కమిషనర్ ద్వారా రూ. 2 కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం.


ఖానాపూర్‌లో అగ్నిమాపక కార్యాలయం కోసం కేటాయించిన స్థలంలో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న ఫైర్ సిబ్బంది (ఫైల్)

ఎప్‌సెట్ ఫలితాలలో ఖానాపూర్ విద్యార్థిని ప్రతిభ

- 438వ ర్యాంక్ సాధించిన గుండేటి రిషిత


గుండేటి రిషిత

ఖానాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఆదివారం విడుదలైన ఎప్‌సెట్ ఫలితాలలో ఖానాపూర్ మండలం తర్లపాడ్ గ్రామానికి చెందిన విద్యార్థిని గుండేటి రిషిత ప్రతిభ కనబరిచింది. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో రిషిత 438వ ర్యాంక్ సాధించింది. తర్లపాడ్‌లో కిరాణా దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్న లక్ష్మీనారాయణ తన కూతురును కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపీసీలో చేర్పించారు. ఇంటర్మీడియట్‌లో సైతం రిషిత 984 మార్కులు సాధించగా.. ఎప్‌సెట్‌లో ఫలితాలలో 438వ ర్యాంక్ సాధించింది. దీంతో పాటు నీట్ పరీక్షలను రాసిన రిషిత ఫలితాల కోసం వేచిచూస్తోంది. కచ్చితంగా నీట్‌లో సైతం మంచి ర్యాంక్ వస్తుందని, మెడిసిన్‌లో సీట్ సాధిస్తానని రిషిత ధీమా వ్యక్తం చేస్తోంది. చిన్ననాటి నుంచి చదువులో చురుకుదనంగా ఉన్న రిషిత 10వ తరగతిలో సైతం 10/10 జీపీఏ సాధించింది. తాజాగా ఎప్‌సెట్‌లో 438వ ర్యాంక్ సాధించిన రిషితను స్థానికులు అభినందిస్తున్నారు.

ఎప్‌సెట్ ఫలితాల్లో ఎస్ఆర్ హవా

నిర్మల్ రూరల్, మే11 (ఆంధ్రజ్యోతి): ఆదివారం విడుదలైన ఎప్‌సెట్ ఫలితాల్లో ఎస్ఆర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని డీజీఎం గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో ఎం. శ్రీనిధి 5,501 ర్యాంక్, కే. వైష్ణవి 12,905 ర్యాంక్ సాధించారు. అదేవిధంగా అగ్రికల్చర్ విభాగంలో బి. వైష్ణవి 6,111, జే.స్నేహ 11,550 ర్యాంక్‌లు సాధించారు. వీరితోపాటుగా 29,000 ర్యాంక్ లోపు 10మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను జోనల్ ఇన్‌చార్జ్ నగేష్, ప్రిన్సిపాల్ వంగ శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.


జే. స్నేహ



ఎం. శ్రీనిధి


బి. వైష్ణవి


కే. వైష్ణవి

రోడ్డు ప్రమాదంలో తండ్రీకూతురి మృతి


రోడ్డు ప్రమాదానికి గురైన కారు


అశోక్, కృతిక (ఫైల్)

నిర్మల్‌రూరల్, మే11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నీలాయిపేట జాతీయ రహదారిపై ఆదివారం వేకువజామున ఐచర్ వాహనం, కారుఢీకొన్న ప్రమాదంలో తండ్రి, కూతురు మృతిచెందినట్లు ఎస్సై లింబాద్రి తెలిపారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ రవీంద్రనగర్ కాలనీకి చెందిన బ్యాటరీల వ్యాపారి బండి అశోక్ (49) హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్న కూతురు కృతిక (21)ను తీసుకొచ్చేందుకు కారులో డ్రైవర్‌తో కలిసి హైదరాబాద్ వెళ్లారు. తిరుగుప్రయాణంలో కారుడ్రైవర్‌కు నిద్రరావడంతో కాసేపు డ్రైవర్‌ను వెనుక సీట్‌లో కూర్చోబెట్టి తన కూతురును ముందు సీట్‌లో కూర్చో బెట్టి అశోక్ డ్రైవింగ్ చేశాడు. ఈ క్రమంలో నీలాయిపేట వద్ద ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనం కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అశోక్, కృతిక మృతిచెందారు. కారుడ్రైవర్‌తోపాటు ఐచర్ వాహనం డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింబాద్రి తెలిపారు.

ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం


లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు


లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

ముథోల్, మే 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈ సందర్భంగా వేదపండితులు వైభవ్, భార్గవ్ పంతులు నేతృత్వంలో పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర అనంతరం శ్రీలక్ష్మీదేవి సహస్ర కుంకుమార్చన అనంతరం శ్రీలక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మహోత్సవం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రి, రవీందర్ రెడ్డి, రాజారెడ్డి, గురుప్రసాద్, సాయిరెడ్డి, ఉదయ్, మాణిక్ రెడ్డి, భక్తులు, గ్రామస్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


హాజరైన భక్తులు

లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బీజేఎల్పీ నేత ప్రత్యేక పూజలు

నిర్మల్ రూరల్: మండలంలోని చిట్యాల్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ భారత సైనికులకు ఆత్మస్థైర్యం నింపాలని, ఆ దిశగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ మండల, గ్రామ కేంద్రాల్లో గల ఆలయాల్లో పూజాకార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు చిట్యాల్ గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, జమాల్, మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, అనిల్, సత్యం చంద్రకాంత్, శ్రీకాంత్ రెడ్డి, రమేష్, సాదం అరవింద్, జుట్టు దినేష్, అయిండ్ల సాత్విక్, సాయేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నిర్మల్ రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఎస్ఎస్ఆర్ పాఠశాలలో 2000-2001లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన గురువులకు మొమెంటోలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరు తాజా తమ జీవన స్థితిగతులను, కుటుంబ వివరాలను సభావేదికగా పంచుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను, పాఠశాలలో చదువుకునే సమయంలో జరిగిన చిన్ననాటి విషయాలను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆటపాటలతో విందు కార్యక్రమంతో గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో..

భైంసారూరల్: మండలంలోని తిమ్మాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో 2008-2009 బ్యాచ్ చెందిన పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. అప్పటి విద్యార్థులంతా ఒకే చోటికి చేరుకుని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులను నేర్పిన పూర్వ గురువులకు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పూర్వ గురువులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన స్థాయికి ఎదగడం సంతోషకరమన్నారు. అనంతరం భారత్-పాకిస్థాన్ యుద్ధంలో మృతిచెందిన అమర జవాన్లకు రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు పలికారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


ఒక్కచోట చేరిన పూర్వ విద్యార్థులు


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్

ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, మే11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలను నడిపించాలని సూచించారు. రైతులకు సమస్యలు ఎదురైతే 9182958858 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలను అధికారులతో సమీక్షించిన కలెక్టర్ కొనుగోలు ప్రక్రియను మరింత వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని, కొనుగోలు అనంతరం ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. ఈప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎం సివిల్ స్లయిస్ సుధాకర్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీసీవో రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వద్దు

సారంగాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేయాలని, ఏమాత్రం జాప్యం చేయొద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ అది అన్నారు. ఆదివారం మండలంలోని జామ్‌లో కౌట్ల(బి) సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు ఎలాంటి ఇబ్బందులను పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే గోనే సంచుల కొరత లేకుండా చూడాలని సూచించారు. అధికంగా ధాన్యాన్ని తూకం చేస్తే సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందించాలన్నారు. విక్రయించిన వరి ధాన్యం డబ్బులను రైతుల బ్యాంకు అకౌంట్‌లలో వెనువెంటనే జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు సొసైటీ సిబ్బంది ఉన్నారు.


వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను అభినందిస్తున్న దృశ్యం

ఎప్‌సెట్ ఫలితాల్లో ఎస్ఆర్ కళాశాల ప్రతిభ

ఆదిలాబాద్ రూరల్, మే 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఎప్ సెట్ ఫలితాల్లో ఆదిలాబాద్ ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. కే.ఏంజిల్ 412, పి.సంజన 2421, ఎ. రిషికేశ్ 2834, బి.అక్షిత 3172, పి.సాయి చరణ్ 3798, ఎన్.అశ్విని 4003, బి.సాయి ప్రసన్న 5651, ఎం.కృష్ణ చైతన్య రెడ్డి 6107, జి.సౌమిక 7322, జి. నితిశ 8714, పి.సృజన్ 13129 మెరుగైన ఫలితాలు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు లెక్చరర్స్‌ను యాజమాన్యం అభినందించి సన్మానించారు. ఇందులో కళాశాల చైర్మన్ వరద రెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్స్ అరవింద్ కుమార్, జైపాల్ రెడ్డి, లలిత పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొని ఒకరి మృతి

నేరడిగొండ, మే 11(ఆంధ్రజ్యోతి): ఆగిఉన్న లారీని వేనుకనుండి కారు ఢీకొనడంతో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని రోల్‌మామడ టోల్ ప్లాజా వద్ద ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న కారు మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద ఆగిఉన్న లారీని బలంగా ఢీకోనడంతో కారులో ప్రయాణిస్తున్న వెంకటేష్, అన్వేష్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా వారిని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన డాక్టర్ అప్పటికే వెంకటేష్(35) మృతి చెందాడని తెలిపారన్నారు, మృతుడు నిర్మల్ జిల్లా కేంద్రం వివేక్‌నగర్‌కు చెందినవాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జైనథ్, మే 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని దీపాయిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2008-09 బ్యాచ్ పదవ తరగతిపూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పుడు చదువు చెప్పిన గురువులను జ్ఞాపికతో పాటు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. 16 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమ జీవితంలో కష్టసుఖాల్లో ఎల్లప్పుడు ముందు ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగయ్య, శ్రీకాంత్, రమేష్, సుజాత, జ్యోతి,పూర్వ విద్యార్థులు విశాల్, దినేష్, ప్రణిత, సరోజ, వెంకటమ్మ, శ్రీలత, ముజ్జు, అశోక్, పల్లవి, మాదవి, సంతోషి, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.



దీపాయిగూడలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సైనికులకు ఏసుప్రభు అండగా ఉండాలి

● చర్చిలో బీజేపీ నాయకుల ప్రత్యేక ప్రార్థన

ఉట్నూర్, మే 11(ఆంధ్రజ్యోతి): బీజేపీ కేంద్ర రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు ఆదివారం భారతదేశ జవానులకు పాకిస్తాన్ ఉగ్రవాదుల నుంచి త్రివిధ దళాల సైనికులకు ఏసుప్రభు అండగా ఉండి దీవించాలని స్థానిక బీజేపీ నాయకులు మండలకేంద్రంలోని చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశం అనుసారం భారతదేశంలో ఉన్న భారతమాత ముద్దుబిడ్డలంతా కూడా 140 కోట్ల మంది ప్రజలు తమ తమ మతాల అనుసారం గుడిలో చర్చిలో మసీదులో భారత జవాన్లకు అండగా మేమున్నాం అంటూ దేవుని ప్రార్థించమని ఆదేశించారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతేకాకుండా అధిష్ఠానం ఆదేశాల మేరకు ఉట్నూర్ మండలంలోని లక్కారం చర్చ్‌లో భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, మండల అధ్యక్షుడు బింగి వెంకటేశ్ నాఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరాంనాయక్ కొండేరి రమేష్, సీపతి లింగగౌడ్, కాల్వరవి, కాలేరి గంగాధర్, కాల్వ సతీష్, జాదవ్ రవి, కుటికెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



చర్చిలో ప్రార్థనలు చేస్తున్న బీజేపీ నాయకులు

● మురళీ నాయక్‌కు నివాళులు

ఉట్నూర్: మండల కేంద్రంలోని ఎల్బీనగర్‌లో ఆదివారం పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన మురళీనాయక్‌కు ఘనంగా నివాళులర్పించారు. సోల్జర్ మురళీనాయక్ చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఈఈ రాథోడ్‌బీమ్రావు మాట్లాడుతూ దేశం కోసం అసువులు బాసిన మురళీ నాయక్ సేవలు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాదవ్ అమృతలాల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



మురళీనాయక్‌కు నివాళులు అర్పిస్తున్న ఎల్బీనగర్ వాసులు

'బుద్ధుడి బోధనలను అనుసరించాలి'

నార్నూర్, మే 11(ఆంధ్రజ్యోతి): బుద్ధుడు తన బోధనల్లో సత్యం, అహింస, ప్రేమ, మానవత్వం గురించి చెప్పారని, ప్రతీఒక్కరు వీటిని అనుసరించాలని దళిత జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సంతోష్ మానే అన్నారు. ఆదివారం మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. సమాజ శాంతి, సోదరభావం కోసం పాటు పడితేనే ఆ బుద్ధభగవానుడి ఆశీస్సులు మనందరిపై ఉంటాయని పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో జయంతి వేడుకలు ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు సిద్ధార్థ, గౌతం, రవీందర్, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

పూర్ణచందర్ నాయక్‌ని కలిసిన సభ్యులు

ఉట్నూర్, మే 11(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ ఐబీ చౌరస్తాలో నూతనంగా ప్రతిష్ఠించే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి సహాయ సహకారాలు అందించాలని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు పూర్ణచందర్ నాయక్‌ని మండల ఉద్యోగ సంఘాల నాయకులు ఆదివారం కలిశారు. ఉట్నూర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని అన్ని హంగులతో నెలకొల్పాలని మండలంలో ఉన్న అన్ని వర్గాలకు చెందిన ఉద్యోగ సంఘ నాయకులు, అంబేద్కర్ అభిమాను లు పూర్ణచందర్ నాయక్‌ని ఆయన నివాసంలో కలిశారు. స్పందించిన ఆయన అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

బోథ్ మండల బీజేపీ కార్యవర్గం ఎన్నిక

బోథ్, మే11(ఆంధ్రజ్యోతి): బీజేపీ మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బోరే రవీందర్, ఉపాధ్యక్షుడిగా బారే భోజన్న, శివప్రసాద్, కచ్చుకాయల హరీష్, సాయారెడ్డిలను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా రోహిత్ ఓటేకర్, గోడెం ఉగాదిరావు, కార్యదర్శిగా బడాల శ్రీకాంత్‌రెడ్డి, ఉప్పల నారాయణ శ్రీకాంత్, అల్లం స్వామి, మండల రాజేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా కె.విజయ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నల్ల గంగయ్య, బీసీ సెల్ అధ్యక్షుడిగా జుట్టు శ్రీనివాస్‌ని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది.

ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం

● పాల్గొన్న మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ అర్బన్, మే 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీలక్ష్మి నరసింహ స్వామి జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన కల్యాణ ఉత్సవంలో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి పూజాదిక్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించగా మాజీ మంత్రి జోగురామన్న పూజల్లో పాల్గొని లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతున్న స్వామివారి కృపతో ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో లోక కళ్యాణార్థం యాగాలు హోమాలతో పాటు చారిత్రాత్మక ఆలయాలను నిర్మించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్ష్మీనరసింహస్వామి యాదగిరిగుట్ట చరిత్రత్మా కంగా రూపుదిద్దిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. ఇందులో గణేష్ శర్మ, వినోద్‌శర్మ, సంతోష్‌శర్మ, కిరణ్‌శర్మ, మాజీ ఎంపీపీ చందాల రాజన్న, మాజీ ఎంపీపీ గడ్డంలస్మన్న తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న



కాలినడకతో ఆదివాసీ గిరిజనుల ప్రయాణం

అభివృద్ధికి అడ్డుకట్ట!!

(5వ పేజీ తరువాయి...)

హస్నాపూర్ రోడ్డుకు రూ.63 లక్షలు మంజూరు కాగా, పనులు ప్రారంభం కాలేదు. వేల నుంచి మోహన్‌రావు రోడ్డుకు కూడా రూ.70 లక్షలు మంజూరు కాగా రెండుసార్లు టెండర్లు పిలిచారు. అయినప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. భైంసా మండలంలోని ఆర్అండ్‌బి రోడ్డు నుంచి కుభీర్.. వయా ఎస్టీ ఆశ్రమ పాఠశాల వరకు రూ.70 లక్షలతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా.. టెండర్‌కు కాంట్రాక్టర్లు దాఖలు చేయడం లేదు. బోథ్ మండలం రోడ్డు నుంచి నక్కలవాడ రోడ్డుకు రూ.12 లక్షలు మంజూరైనా పనులు ప్రారంభం కాకపోవడంతో రోడ్డు నిర్మాణానికి మంజూరైన నిధులు రద్దు అయ్యాయి.

రోడ్లకు నిధులు మంజూరైనా..

దిలావర్‌పూర్ మండలంలోని ఆర్అండ్‌బి రోడ్డు నుంచి బన్సపల్లి హౌజింగ్ కాలనీ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.కోటీ 50 లక్షలు, జాతీయ రహదారి నుంచి బన్సపల్లి రోడ్డుకు రూ.కోటీ 35 లక్షలు, ఇచ్చోడ మండలం సిరిచెల్మ నుంచి నారాయణపూర్ రోడ్డుకు కోటీ రూపాయలు, మామడ మండలం మొర్రిగూడ నుంచి గాయంపల్లి రోడ్డుకు రూ.కోటీ 87 లక్షలు, నేరడిగొండ మండలం ఆర్అండ్‌బి రోడ్డు నుంచి సావర్గాం రోడ్డుకు రూ.21 లక్షలు, నిర్మల్ మండలం ఎల్లారెడ్డిపేట్ నుంచి మేడమ్‌పల్లి రోడ్డుకు రూ.2 కోట్ల 62 లక్షలు, వెంకటాపూర్ నుంచి మేడంపల్లి రోడ్డుకు రూ.కోటీ 87 లక్షలు, రత్నాపూర్ నుంచి ముత్తాపూర్ రోడ్డుకు రూ.75 లక్షలు, సారంగాపూర్ మండలం పీఆర్ రోడ్డు నుంచి దేవలాతండా రోడ్డుకు రూ.37 లక్షలు, ధని నుంచి రాజేశ్వర్‌తండా రోడ్డుకు రూ.కోటీ 16లక్షలు, సిరిపల్లి నుంచి బండారేవతండా రోడ్డుకు రూ.75 లక్షలు, జైనూరు మండలం పీఆర్ రోడ్డు నుంచి కోలాంగూడా రోడ్డుకు రూ.75 లక్షలు, తిర్యాని మండలంలోని జడ్పీ రోడ్డు నుంచి బోగడగూడ రోడ్డుకు రూ.70 లక్షలు, ఆర్అండ్‌బి రోడ్డు నుంచి పాతగుడ రోడ్డుకు రూ.66 లక్షలు, ఇంద్రవెల్లి మండలం సాలెగూడ నుంచి పీఆర్ రోడ్డు వయా దోబిగూడా మోహన్‌గూడ, తేజపూర్ రోడ్డుకు రూ.కోటీ నాలుగు లక్షలు, జన్నారం మండలం వెంకటాపూర్ నుంచి బోల్డ్‌కూడ రోడ్డుకు రూ.కోటీ 11 లక్షలు, మాముడ మండలం 44 జాతీయ రహదారి నుంచి పులిమడుగు రోడ్డుకు రూ.కోటీ 12 లక్షలు, బేల భవానిగూడ పీఆర్ రోడ్డు నుంచి పూసమ్‌గూడ రోడ్డుకు రూ.48 లక్షలు, బోథ్ మండలం ధన్నూర్ నుంచి నాగపూర్ రోడ్డుకు రూ.88 లక్షలు, మర్లపల్లి ఆర్అండ్‌బి రోడ్డు నుంచి కొత్తపల్లి వయా రెండ్లపల్లి ఎకరపల్లి రోడ్డుకు రూ.కోటీ 20 లక్షలు, మండలం పీఆర్ రోడ్డు నుంచి మామిడిగూడ గొదురుగూడ, శాంతగూడ రోడ్డుకు రూ.40 లక్షలు, వీఆర్ రోడ్డు నుంచి అరకపల్లి.. వయా చిన్న మల్కాపూర్ రోడ్డుకు రూ.కోటీ 66 లక్షల వంతున నిధులు మంజూరై మూడేళ్లు కావొస్తోంది. అయినా పనుల నిర్వహణ కోసం కాంట్రాక్టర్లు టెండర్లు పిలిచినా ముందుకు రావడం లేదు. ఫలితంగా ఐటీడీఏ ఆధ్వర్యంలోని గిరిజన గ్రామాల రోడ్ల నిర్మాణాలకు మహర్దశ పట్టక పోవడంతో మారుమూల గిరిజన గ్రామాల ప్రజలు రోడ్లు లేక అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు.

ఎప్‌సెట్‌లో ముథోల్ విద్యార్థి ప్రతిభ

ముథోల్, మే11 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్‌లో ఫలితాల్లో ముథోల్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులైన పోతుల్‌వార్ సురేష్-స్వప్న దంపతుల కుమారుడు పోతుల్‌వార్ సృజన్ కుమార్ విద్యార్థి రాష్ట్రస్థాయిలో 91 ర్యాంక్ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అలాగే దేవంలోని అత్యుత్తమ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం కోసం నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షలో సైతం ఆల్ ఇండియా 105 ర్యాంక్ ఓబీసీ కేటగిరీలో సాధించారు. దీంతో పలువురు విద్యార్థిని అభినందించారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ఉద్యోగాలు

బాసర, మే 11 (ఆంధ్రజ్యోతి): బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రాంగణ నియమకాల్లో ప్రతిభ చాటారు. ప్రముఖ సంస్థ వింటేజ్ కాఫీ ఇండియాలో విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈఈఈ నుంచి ఒకరు, కెమికల్ ఇంజనీరింగ్ నుంచి ఇద్దరు, కంప్యూటర్ సైన్స్ నుంచి ఒకరు, మెకానికల్ ఇంజనీరింగ్ నుంచి ఒకరు ఉద్యోగాలు సాధించారు. వార్షిక వేతనం రూ.3.5 లక్షల నుంచి రూ.5లక్షల వరకు ఉండే ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను వీసీ గోవర్ధన్ ఇతర అధికారులు అభినందించారు.

మాజీ సర్పంచ్ అంత్యక్రియలకు హాజరైన మాజీ మంత్రి అల్లోల

సారంగాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గల వంజర్ గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందారు. దీంతో ఆయన అంత్యక్రియలకు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి హాజరై బాధిత కుటుంబానికి అండగా ఉంటానని బాధిత కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.

నేడు విద్యుత్ అంతరాయం

నిర్మల్ కల్చరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): గాజులపేట్, బంగాల్‌పేట్ 11కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ మార్కెట్, మోచిగల్లీ, బుధవార్‌పేట్, బం గాల్‌పేట్, నాయుడివాడ, డాక్టర్‌లైన్, రామారావు బాగ్, బోయివాడ ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

కుంటాల, మే11 (ఆంధ్ర జ్యోతి): భూభారతి పైలట్ ప్రాజెక్టులో భాగంగా కుంటాల మండలంలో రెవెన్యూ సిబ్బంది గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను అందజేయని రైతుల కోసం తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగానే ఆదివారం కూడా రెవెన్యూసిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తులను స్వీకరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

తానూర్, మే 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బేల్ తరోడ గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందినట్లు ట్రైని ఎస్సై నవనీత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బెంబర్ గ్రామంలో అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా కుంటాల మండలంలోని లింబా గ్రామానికి చెందిన సంజీవ్ (30) బెల్‌తరోడా సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పింది. రోడ్డు కిందికి ద్విచక్రవాహనం దూసుకుపోవడంతో బలమైన గాయాలు కావడంతో సంజీవ్ మృతిచెందినట్లు తెలిపారు.

రైతులను హడలెత్తిస్తున్న అకాల వర్షాలు

● ఖానాపూర్‌లో ఈదురు గాలులతో కూడిన చిరుజల్లులు ● పలుచోట్ల నేలకొరిగిన వరి పంట



ఈదురుగాలులతో నేలకొరిగిన వరి పంట



వర్షం భయానికి ధాన్యం కుప్పలపై కవర్లు కప్పిన రైతులు

ఖానాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి) : ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందే సమయంలో వాతావరణం రైతులను హడలెత్తిస్తోంది. శనివారం రాత్రి జిల్లాలో పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో వాతావరణంలో మార్పు అన్నదాతకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వరి పంట చివరి దశకు చేరిన తరుణంలో కోతలు పూర్తి చేసుకున్న రైతులు కల్లాలకు ధాన్యాన్ని తరలించారు. కల్లాల్లో ఉన్న ధాన్యం తడిసిపోతుందని రైతులు నిత్యం సాయంత్రం కాగానే ధాన్యాన్ని కుప్ప చేయడం, తిరిగి ప్రొద్దున ధాన్యాన్ని ఆరబెట్టడం చేస్తూ ఇబ్బంది పడుతున్నారు. మరోపక్క కోతలకు సిద్ధంగా ఉన్న వరి పొలం ఈదురు గాలులకు అడ్డం పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖానాపూర్ మండలంలో శనివారం అర్ధరాత్రి భారీ ఈదురు గాలులతో వచ్చిన చిరుజల్లులకు పలుచోట్ల వరిపంట నేలకొరిగింది. ఈ మిశ్రమ వాతావరణంతో పంట చివరిదశలో నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. జిల్లాలో ఆదివారం 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఆకాశం మేఘావృతమై ఉండడంతో నిన్న మొన్నటి వరకు ఉన్న ఎండ తీవ్రత ఆదివారం కనిపించకపోవడంతో ఎండ వేడిమి నుండి కాస్త ఉపశమనం పొందారు.

గట్టుమైసమ్మ ఆలయంలో బీజేపీ నాయకుల పూజలు



జాతీయ పతకాలను ప్రదర్శిస్తున్న నాయకులు



లోకేశ్వరంలో పూజలు చేస్తున్న నాయకులు

భైంసా, మే11 (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు, పాకిస్థాన్‌కు తగు రీతిలో గుణపాఠం నేర్పేందుకు భారత సైన్యానికి మరింత శక్తి, సామర్థ్యాలను ప్రసాదించాలని కోరుతూ భైంసాలోని గట్టు మైసమ్మ ఆలయంలో బీజేపీ నాయకులు పూజలు చేశారు. ఆదివారం ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ ఆధ్వర్యంలో భైంసా పట్టణ బీజేపీ అధ్యక్షుడు రావుల రాము, జిల్లా కార్యవర్గ ప్రతినిధి ఎనుపోతుల మల్లేశ్వర్ సారథ్యంలో బీజేపీ శ్రేణులు గట్టుమైసమ్మ ఆలయానికి జాతీయ పతకాలను పట్టుకుని భారీ సంఖ్యలో వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ పేరిట ఉగ్రవాద స్థావరాలను తుద ముట్టించిన భారత సైన్యం తీరు ప్రపంచ దేశాలను నివ్వేరపరిచిందన్నారు. ఇద్దరు మహిళా కమాండర్ల నాయకత్వంలో సాహసోపేతంగా ఆపరేషన్ సిందూర్ విజయవంతమయ్యిందన్నారు. దాయదిని మట్టి కరిపించి గుణపాఠం నేర్పిన భారత సైన్యానికి అందరం అండా నిలుద్దామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా బీజేపీ శ్రేణులు ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ సైనికుల ధైర్య, సాహసాలకు అనుకూలంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ జాతీయ పతకాలతో భారీగా ప్రదర్శనలు చేపట్టారు. పాకిస్థాన్, ఉగ్రమూకలదాడుల్లో అమరులైన సైనికులకు నివాళులర్పించారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించారు. ఇందులో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ తోట లింగురామ్, పీఏసీఎస్ డైరెక్టర్ వడ్నపు శ్రీనివాస్, పార్టీ ప్రతినిధులు తూమోల్ల దత్తాత్రి, బోస్లే పండిత్‌రావ్ పాటిల్, బండారి దిలీప్, కాసరోళ్ల ప్రవీణ్, గోపాల్ సూత్రావే, రావుల పోశెట్టి, కోర్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాసరలో పూజలు

బాసర: సరిహద్దుల్లో శత్రుదేశం పాకిస్థాన్‌తో పోరాడుతున్న సైనికులకు మద్దతుగా ఆదివారం బాసర మండల కేంద్రంలో గల పురాతన శివాలయం పాపహరేశ్వర ఆలయంలో బీజేపీనాయకులు పూజలు నిర్వహించారు. ప్రాణాలకు తెగించి పోరాడుతున్న త్రివిధ దళాలకు మరింత ఆత్మస్థైర్యం, మనో ధైర్యం కలుగలని శాస్త్రోక్తంగా అభిషేకం, అర్చన, హారతి పూజలు చేయించారు. ధర్మ యుద్ధంలో భారత్‌దేనన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయినాథ్, నాయకులు ప్రతాప్‌రావు, సాయిబాబా, రమేష్ పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

లోకేశ్వరం: పార్టీ పిలుపు, శాసనసభ సభ్యులు పవార్ రామారావు మార్గదర్శకాల మేరకు భారత సైనికుల క్షేమం కోసం, సైనికులకు ఉన్నతశక్తి సామర్థ్యాలు భగవంతుడు సమకూర్చాలని బీజేపీ నాయకులు లోకేశ్వరం శివాలయంతో పాటు అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి. సాయన్న, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు ఎం. శ్రీధర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ చిన్నారావు, మండల ప్రధాన కార్యదర్శి కొండాపురం రాజశేఖర్, ఓబీసీ మండల అధ్యక్షులు కైరి శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.



కోనేరు వద్ద స్నానం చేస్తున్న భక్తులు

అడెల్లి పోచమ్మకు ప్రత్యేక పూజలు

సారంగాపూర్, మే11(ఆంధ్రజ్యోతి): మండలంలోని అడెల్లి మహాపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఆలయ పరిసరాల ప్రాంతంలో గల కోనేరులో స్నానం చేసి ఆలయంలో మొక్కులను తీర్చుకుని అమ్మవారికి పెరుగన్నాన్ని నైవేద్యంగా సమర్పించారు. భక్తులు ఆలయ ఇన్‌చార్జీ ఈవో రమేష్ ఆలయంలో మొక్కులు తీర్చుకోవడానికి వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా ఉండడానికి గట్టి చర్యలు చేపట్టారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయం వద్ద తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకున్నారు.

గజ్జలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తజనం

కుంటాల, మే11 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రం కుంటాల భక్తుల ఇలవెల్పు గజ్జలమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తింది. వర్షాకాలం సమీపిస్తుడడంతో అధికసంఖ్యలో వ్యవసాయ దారులు గజ్జలమ్మ ఆలయంలో గజ్జలమ్మకు ప్రీతిపాత్రమైన నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

భైంసా, మే11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నరసింహనగర్ కాలనీ పరిధిలో గల నరసింహస్వామి మందిరంలో ఆదివారం నరసింహ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆలయ నిర్వాహకులు నరసింహ స్వామి విగ్రహాన్ని, ఆలయాన్ని సర్వంగా సుందరంగా అలంకరించారు. వేడుకలలో భాగంగా వేకువ జాములో నరసింహస్వామి విగ్రహానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ భక్తులతోపాటు సమీప గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తుల నరసింహ నామస్మరణతో నరసింహనగర్ కాలనీ మార్మోగిపోయింది. వేకువ జామున ప్రారంభమైన వేడుకలు భక్తుల కోలాహలంతో సాయంత్రం వరకు కన్నుల పండువగా కొనసాగాయి. సాయంత్రం వేళలో పండితులు, బ్రహ్మణుల మంత్రోచ్చారణల మధ్య నరసింహస్వామి జన్మోత్సవ వేడుకలు వైభవోపేతంగా కొనసాగాయి. సోమవారం ఆలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.



భైంసా నరసింహ స్వామి ఆలయంలో భక్తులు

సమస్యల వలయంలో ప్రభుత్వ ఆసుపత్రి

● ఇచ్చోడ పీహెచ్‌సీలో రోగులకు అవస్థలు ● అధ్వానంగా ఆసుపత్రిలో వసతులు


ఇచ్చోడ, మే 11 (ఆంధ్రజ్యోతి) : నిత్యం 50 నుంచి 100 మంది వరకు రోగులు ఆసుపత్రికి వచ్చే పెద్దాసుపత్రి ఇది. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య రక్షణ ధ్యేయంగా నెలకొల్పిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిస్థితి అధ్వానంగా మారుతోంది. వైద్య సిబ్బంది సమయపాలన పాటించక రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఆసుపత్రుల్లో పారిశుధ్యం, వసతుల తీరు బాగుండడంలేదు. ఇచ్చోడ మండల కేంద్రంలోని 24గంటల ఆసుపత్రి పేరుకే ఉంది. కేవలం స్టాఫ్‌నర్సుల వైద్యమే ఎక్కువగా ఇక్కడ నిర్వహించాల్సి వస్తోంది. ఇచ్చోడలో 24 గంటల ఆసు పత్రుల పనితీరు అధ్వానంగా మారింది.

ఆసుపత్రిలో వసతుల అధ్వానం

ఇచ్చోడ ఆసుపత్రికి ప్రహారి శిథిలావస్థలకు చేరి అక్కడక్కడ పడిపోయింది. దీంతో పశువులు, కుక్కలు సంచరిస్తుంటాయి. ఆసుపత్రికి భద్రత లేదని సిబ్బంది, రోగులు వాపోతున్నారు. రాత్రివేళల్లో ఆసుపత్రి వైపు పూర్తిగా అంధకారం నెలకొని ఉంటుంది. మహిళల కోసం విలువైన స్కానింగ్ యంత్రం ఉన్నప్పటికి నిర్వహణకు సిబ్బంది లేక వినియోగంలో లేదు. రోగుల గదిలో మంచాలు, పరుపుల పరిస్థితి చెప్పాల్సిన వసరం లేదు. ఆసుపత్రిలో మంచాలు ఉన్న నట్ బోల్టులు లూజ్ ఉండడంతో మంచాలు ఉయ్యాల లాగా ఊగుతుంటాయి. మంచాల మీద పరు పులు మొత్తం చిరిగి పోవడంతో పరుపులోపల ఉన్న మెత్తటి స్పాంజి బయటకు కనిపిస్తుంది. కనీసం రోగులు వస్తే పరు పులపైన వే యడానికి దుప్పట్లు అందుబాటులో ఉండవు. సిబ్బందిని అడిగితే ఉతికాం.. ఆరేసాం.. ఈ రోజే వేయలేదు అంటూ రోగులకు సమాధానాలు ఇస్తుంటారు. ఆసుపత్రి లో మరు గుదొడ్లు కంపుతో నిండు కుంటాయి. పరిశుభ్రత ఏ మాత్రం లేకపోవడంతో దుర్వాసన వస్తోంది. ఆసుపత్రి ప్రాంగణమంతా చెత్తచెదారంతో నిండి ఉన్న అక్కడి వారికి మాత్రం అది కనిపించక పోవడం దారుణం. ఆసుపత్రి ప్రాంగణం పిచ్చిమెక్కల తో దర్శనిమిస్తోంది. పేరుకే పెద్దసుపత్రి కానీ వసతుల లేమి, సిబ్బంది నిర్లక్ష్యంతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఆసుపత్రికి రావాలంటేనే ఆలోచిస్తున్నారు. ఇచ్చోడ పీహెచ్‌సీకి వచ్చిన రోగులకు ఎలాంటి వైద్యం అందించకుండా నేరుగా ఆదిలాబాద్ ఆసుపత్రికి రిఫర్ చేస్తుండడం గమనార్హం.



ఇచ్చోడ 24గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



ఆసుపత్రిలో సిబ్బంది లేకపోవడంతో ఓ రూమ్‌లో ఉన్న స్కానింగ్ మిషన్ ఇదే..



ఆసుపత్రి ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలు



పరుపులపై దుప్పట్లు లేక అవస్థలు పడుతున్న రోగులు



చిరిగిపోయిన పరుపులు



పదిలో ప్రతిభ కనబరిచిన మస్కాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో చేయించిన ఫ్లెక్సీలు

ప్రైవేట్‌కు దీటుగా ప్రచార హోరు

● మస్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చుకునేందుకు ఉపాధ్యాయుల వినూత్న యత్నం

ఖానాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందంటే చాలు ఇక తమ లక్ష్యం నెరవేరినట్లే అన్నట్లుగా వ్యవహరించి ఇటు ఉద్యోగంతో పాటు అటు ఇతర వ్యాపారాలపై దృష్టి సారించేవారు ఈ రోజుల్లో కోకొల్లలుగా ఉన్నారు. తాము చేస్తున్న ఉద్యోగం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ తమ వద్ద చదువుతున్న విద్యార్థులను చక్కటి ఫలితాల వైపు తీసుకెళ్తూ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరో వినూత్న ప్రయత్నంతో మళ్లీ పలువురి మన్ననలు పొందుతున్నారు. ఈ ఏడాది పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల్లో చక్కటి ప్రతిభను కనబరిచిన విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలను తయారు చేయించి ఖానాపూర్ పట్టణంలోని ప్రధాన కూడళ్లతో పాటు మండలంలోని మస్కాపూర్, సుర్జాపూర్, బాదనకుర్తి గ్రామాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు. ప్రైవేట్‌కు దీటుగా ఓ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను తమ పాఠశాలల్లోకి ఆహ్వానించేందుకు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కొనసాగుతుండడం, అందులో ఆదివారం అయినప్పటికీ ఉపాధ్యాయులు తాము పని చేస్తున్న పాఠశాల ద్వారా నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి మరింత మంది నిరుపేదలను పాఠశాలలో చేర్చుకు నేందుకు చేస్తున్న ప్రచారం ఇతర ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు.



ఉపాధ్యాయులు తయారు చేయించిన కరపత్రం

ముథోల్‌లో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటయ్యేనా?

● ముథోల్‌లో సౌకర్యాలున్నా ఏర్పాటు చేయని ప్రభుత్వం

● అగ్రికల్చర్ విద్యకు దూరమవుతున్న విద్యార్థులు

ముథోల్, మే 11 (ఆంధ్రజ్యోతి): అన్ని సౌకర్యాలు ఉన్న నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల లేకపోవడంతో అగ్రికల్చర్ విద్య విద్యార్థులకు అందని ద్రాక్షగా మారింది. ముథోల్‌లో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై విద్యార్థులు, విద్యావంతులు మండి పడుతున్నారు. ముథోల్‌లో పాలిటెక్నికల్ కళాశాల లేకపోవడంతో అగ్రికల్చర్ విద్యకు విద్యార్థులు దూరమవున్నారు. వ్యవ సాయ ఆధారిత ప్రాంతమైనప్పటికీ కళాశాల లేకపోవడం విద్యార్థుల పాలిట శాపంగా మారింది. పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి విద్యార్థులకు ఇంటర్‌తో సమానమైన అగ్రికల్చర్ పాలిటెక్నిక్ డిప్లొమా కళాశాల లేకపోవడడంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. ప్రైవేటు కళాశాలల్లో విద్యను అభ్యసించి విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మరికొంత మంది విద్యార్థులు చేసేది ఏమిలేక ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరుతున్నారు. దీంతో అందుబాటులో కళాశాల లేకపోవడంతో అగ్రికల్చర్ విద్య అందడం లేదు. జిల్లా కేంద్రం ముథోల్ నుండి సుమారు 52 కిలో మీటర్ల దూరం ఉంటుంది. దీంతో మధ్యతరగతి విద్యర్థులకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతన్నాయి. నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పాలిటెక్నిక్ కళాశాల చేయాలన్న కోరిక ఉన్నప్పటికీ కళాశాల అందుబాటులో లేకపోవడం కొందరు చదువును మధ్యలో ఆపేయడం, మరి కొందరు ఇంటర్ చదవడం, ఆర్థిక స్తోమత ఉన్నవారు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉంది. ఇక్కడ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాడానికి అనువైన స్థలం సైతం ఉంది. ఇక్కడి ప్రాంతంలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసినట్లయితే ముథోల్ నియోజకవర్గ పరిధిలో ముథోల్, బాసర, తానూర్, లోకేశ్వరం, భైంసా, కుబీర్, కుంటాల విద్యార్థులకు మేలు జరుగుతుందని పలువురు కోరుతున్నారు.



ముథోల్ వ్యవసాయ పరిశోధన స్థానం

అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల లేక ఇబ్బంది

● డి. తరుణ్, విద్యార్థి



అందుబాటులో అగ్రికల్చర్ కళాశాల లేకపోవడంతో పదో తరగతి తరువాత ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడంతో అగ్రికల్చర్ విద్యను అభ్యసించాలని ఆశ ఉంది. అయినప్పటికీ అందుబాటులో కళాశాల లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. అయిష్టంగానే ఇతర కోర్సులు నేర్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక్కడి ప్రాంతంలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసినట్లయితే ఇక్కడి విద్యార్థులకు అగ్రికల్చర్ విద్య అందుతుంది.

ఆసక్తి ఉన్నా పాలిటెక్నిక్ చేయలేకపోయాను

● శివ కుమార్, విద్యార్థి



ఇంటర్‌లో పాలిటెక్నిక్ డిప్లొమా చేయాలనుకున్న అందుబాటులో కళాశాల లేకపోవడంతో చేయలేకపోయాను. దూర ప్రాంతాలకు వెళ్లలేక ఇంటర్ చేయాల్సి వచ్చింది. ఇంటర్ పూర్తి చేసి డిగ్రీ చేస్తున్నాను. నా లాంటి ఎంతో మంది విద్యార్థులు అగ్రికల్చర్ కళాశాల లేక వ్యవసాయ విద్యకు దూరమవుతున్నారు. ప్రభుత్వం స్పందించి ముథోల్ లో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలి.

అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలి

● పి. మనీష్, విద్యార్థి



నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలి. దీంతో విద్యార్థులకు విద్య అందుతుంది. ఇప్పటికే ముథోల్‌లో వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉంది. పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తే మా లాంటి పేద విద్యార్థులకు మేలు జరుగుతుంది. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

దాహార్తిని తీరుస్తున్న చలి వేంద్రాలు



భైంసాలోని ప్రధాన రోడ్డు మార్గంలో వ్యాపారి ఏర్పాటు చేసిన చలి వేంద్రం



భైంసా బస్టాండ్ సమీపంలోని చలి వేంద్రం వద్ద నీటిని తాగుతున్న ప్రయాణికులు

భైంసా,మే 11 (ఆంధ్రజ్యోతి): : రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసా పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో దాతలు ఏర్పాటు చేసిన చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి. మండుటెండల్లో దప్పికతో అలమటించే వారికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. పట్టణంలో గత నెలలో పలు సంఘాలు, వ్యాపార సంస్థలు, ప్రజల దప్పికను తీర్చేందుకు గాను చలి వేంద్రాలను ఏర్పాటు చేశారు. నిర్వాహకులు ప్రతి నిత్యం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తాము ఏర్పాటు చేసిన చలి వేంద్రాలలో చన్నీటి సేవను అందిస్తున్నారు. ఎండల ప్రభావం తగ్గే వరకు చలి వేంద్రాలను కొనసాగిస్తామని నిర్వాహక దాతలు వెల్లడించారు. భూగర్భ జలాలు అడుగంటిపోయిన నేపథ్యంలో అన్ని ప్రాంతాల్లోనూ నీటి ఎద్దడి నెలకొంది. తాగు నీటి కోసం జనం తంటాలు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దాతలు ముందుకు వచ్చి చన్నీటి సేవను చేస్తుండటం ఆదర్శంగా నిలుస్తోంది. చలి వేంద్రాల నిర్వాహకుల సేవలను ప్రజలు అభినందిస్తున్నారు.



భైంసాలో ప్రధాన రోడ్డు మార్గంలోని చలి వేంద్రంలో నీటిని తాగుతున్న జనాలు



ఇచ్చోడ మండలం



నేరడిగొండ మండలం



కరిగిపోతున్న గుట్టలు.. కదుముని అధికారులు

● నిబంధనలకు పాతర ● అక్రమార్కులకు కాసుల వర్షం

ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో గుట్టలు కళ్లముందే కరిగి పోతున్నాయి. ప్రకృతి సహజ సిద్ధమన ఆనవాళ్లను కోల్పోతున్నాయి. కొందరు అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి.మట్టే కదా.. అదేం చేస్తారని అనుకోవచ్చు. అదే మట్టిని మాయం చేస్తున్నారు. అక్రమార్కులు గుట్టలకు గుట్టలను మాయం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడే కాలనీలు, రోడ్లకు, ఇళ్ల పునాదుల్లోకి మట్టిని యదేచ్ఛగా తరలించి లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. ఆదిలాబాద్ పరిసర ప్రాంతాలతో పాటు నేరడి గొండ, ఇచ్చోడ, బోథ్, మండలాల్లో జేసీబీలతో రాత్రింభవళ్లు తవ్వకాలు జరిపి గుట్టలను సొరంగాలుగా మారుస్తున్నారు. ఈ తవ్వకాలు ప్రభుత్వ భూముల్లోనే జరుపుతు టిప్పర్లు, ట్రాక్టర్లు, లారీల ద్వారా అక్ర మంగా తరలిస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి సైతం గండిపడుతుంది. నిబం ధనలకు పాతరేస్తూ సర్కారుకు రావాల్సిన రాయల్టిని ఎగ్గొడు తున్నారు.

● (ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్ స్టాఫ్ ఫొటోగ్రాఫర్)

బోథ్ మండలం



కుప్టి బ్రిడ్జి దగ్గర



తలమడుగులో..



● ఉట్నూర్‌లోని ఐటీడీఏ కార్యాలయం



● అటవీ శాఖ అనుమతులు రాని ఉమాపతి కుంట బీటీ రోడ్డు



● వానాకాలం వంతెన లేక వాగులో నుంచి నడిచి వెళ్తున్న ఆదివాసీలు(ఫైల్)

అభివృద్ధికి.. అడ్డుకట్ట!!

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గ్రామీణ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి నిధుల మంజూరు
- ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పనులు
- రోడ్డు నిర్మాణ పనులకు తప్పని అటవీ శాఖ అడ్డంకులు
- నిధులు మంజూరైనా ముందుకు రాని కాంట్రాక్టర్లు
- సరైన రోడ్డు మార్గాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఆదివాసీ గిరిజనులు

ఉట్నూర్, మే 11(ఆంధ్రజ్యోతి): దేవుడు వరమిచ్చినా.. కరుణించని పూజారి అన్న చందంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గ్రామీణ గిరిజన ప్రాంతాల రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నా.. అటవీ శాఖ అడ్డంకులు వేస్తోంది. దీంతో గిరిజన గ్రామాల రోడ్ల పరిస్థితి కొలిక్కి రావడం లేదు. దశాబ్దాలుగా గిరిజన ప్రాంతాల పరిస్థితి అభివృద్ధికి దూరంగా.. ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉండిపోయింది. 2022-23 సంవత్సరంలో సుమారు రూ.5000 కోట్ల విలువ గల రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉట్నూర్ సమగ్ర గిరిజనాబివృద్ధి సంస్థ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేసింది. అయినప్పటికీ పనులు ముందుకు సాగడం లేదు. ఉట్నూర్ మండలంలోని బీర్సాయిపేట నుంచి భూపేటకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.35 లక్షలు మంజూరు కాగా.. అటవీ శాఖ అడ్డంకులు ఏర్పడ్డాయి. ఉట్నూర్ మండల కేంద్రం నుంచి కొమ్ముగూడెం మీదుగా ఉమాపతి కుంట బీటీ రోడ్డు నిర్మాణం కోసం కోటి రూపాయలు మంజూరు కాగా.. అటవీ శాఖ అడ్డంకులు ఏర్పడ్డాయి. ఉమ్మడి జిల్లాలోని వాంకిడి మండలం పీఆర్ రోడ్డు నుంచి డోంగ్రాగావ్.. వయా దొడ్డిగూడ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.36.2 లక్షలు మంజూరయ్యాయి. కాగా ఆర్అండ్‌బి రోడ్డు నుంచి గొండుకోసర రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు, తలమడుగు మండలం ఉమ్రి నుంచి గోగూరివాడ రోడ్డుకు రూ.30 లక్షలు, ఇదే మండలంలోని ఉమ్రి నుంచి గొగురివాడి రోడ్డుపై ఉన్న వంతెన నిర్మాణానికి రూ.4 లక్షలు, ఆదిలాబాద్ మండలం అసోద నుంచి బొప్పాపూర్ రోడ్డుకు రూ.కోటీ 16 లక్షలు, బజార్‌హత్నూర్ మండలం బూతాయితండా నుంచి డెడ్రా రోడ్డుకు రూ.కోటీ 75 లక్షలు, బూతాయి నుంచి ఉమార్ద రోడ్డుకు రూ.3 కోట్ల 77లక్షలు, బూతాయి నుంచి గిర్జాయి రోడ్డుకు రూ.కోటీ పది లక్షలు, డేటా నుంచి మార్కాపూర్ రోడ్డుకు రూ.కోటీ 55 లక్షలు, బేల మండలం గణేష్‌పూర్ నుంచి రాయపూర్ రోడ్డుకు రూ.కోటీ 40 లక్షలు, ఇచ్చోడ మండలం మంగుగూడ నుంచి దేవుజిగూడ రోడ్డు నిర్మాణానికి రూ.77 లక్షలు, మాన్కాపూర్ నుంచి జోగిపేట వయా గడలపల్లి రోడ్డుకు రూ.కోటీ 97 లక్షలు, మామిడ మండలంలోని రాచకోటి నుంచి మల్లాపూర్ రోడ్డుకు రూ.మూడు కోట్లు, నేరడిగొండ మండలం వెంకటాపూర్ నుంచి కుంటాల రోడ్డుకు రూ.కోటీ 83 లక్షలు, గాదిగూడ మండలం పునగూడ నుంచి గాదిగూడ రోడ్డుకు కోటి రూపాయలు మంజూరయ్యాయి. కాగా అటవీ శాఖ అడ్డంకుల వల్ల ఈ రోడ్ల నిర్మాణ పనులు నిలిచి పోయాయి.



● నర్సాపూర్(జె) వాగుపై నిర్మాణం కాని వంతెన

ముందుకు రాని కాంట్రాక్టర్లు!!

రోడ్ల నిర్మాణ పనులు నిర్వహించడానికి రాష్ట్ర ఇంజనీరింగ్ శాఖ అధికారులు టెండర్లు పిలిచినా.. కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. అప్పుల ఊబిలో కూరుకు పోయిన తాము చేసిన పనులకు బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందుల పాలవుతుంటే కొత్తగా పనులు ఎక్కడి నుంచి చేస్తామని కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. బజార్‌హత్నూర్ మండలం రాంపూర్ నుంచి లక్ష్మి నాయక్ తండా రోడ్డుకు రూ.80 లక్షలు మంజూరు కాగా పనులు ప్రారంభం కాలేదు. బేల మండలం కరోని రోడ్డు నుంచి

(తరువాయి 6వ పేజీలో...)

వంతెన నిర్మాణం పూర్తి చేయాలి

: రాధాబాయి, స్థానికురాలు, నర్సాపూర్(జె)



అటవీ శాఖ అనుమతులు లేవంటూ వాగుపై వంతెన నిర్మించకుండా అడ్డుకున్నారు. ఫలితంగా ప్రతి యేటా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వంతెన పూర్తి చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలి.

నిధుల విడుదల కోసం లేఖలు రాస్తున్నాం

: జాదవ్ తానాజి, ఈఈ, ఐటీడీఏ ఉట్నూర్



ఉమ్మడి జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో రోడ్లు, భవనాల నిర్మాణం కోసం చేపట్టిన పనుల తాలుకు నిధుల విడుదల కోసం ఉన్నతాధికారులకు లేఖలు రాస్తున్నాం. నిధులు విడుదల కాగానే కాంట్రాక్టర్లకు చెల్లిస్తాం. అదేవిధంగా గిరిజన ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి అటవీ శాఖ అడ్డంకులు వస్తున్నాయి. గిరిజన సంక్షేమ శాఖలో నిధుల కొరత ఉండడంతో పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు టెండర్లు దాఖలు చేయడం లేదు.

అటవీ శాఖ అనుమతుల కోసం కృషి చేస్తున్నాం

: వెడ్మబొజ్జు పటేల్, ఎమ్మెల్యే, ఖానాపూర్



ఫారెస్టు రైట్స్ కమిటీ ద్వారా గిరిజన ప్రాంతాలలోని రోడ్ల నిర్మాణానికి అటవీ అనుమతుల కోసం కృషి చేస్తున్నాం. ముఖ్యంగా ఖానాపూర్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలు అన్నీ అటవీ ప్రాంతంలోనే ఉండడం వల్ల గిరిజనులకు ఇబ్బంది అవుతుందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అటవీ అనుమతులు తెచ్చి రోడ్ల నిర్మాణం చేపడతాం.



నిరాల వద్ద రూట్ క్లియర్ చేస్తున్న మాజీ మంత్రి రామన్న

నిరాల వద్ద 108కు రూట్ క్లియర్ చేసిన మాజీ మంత్రి

జైనథ్, మే 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని నిరాల గ్రామం వద్ద జాతీయ రహదారి పనుల కారణంగా ఆదివారం వాహనాల రద్దీ విపరీతంగా పెరిగి పోయింది. ఇందులో 108 వాహనం ఇరుక్కుపోయింది. అటువైపు వాహనంలో వస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న నిరాల మధ్యలో వాహనం దిగి ట్రాఫిక్ క్లియర్ చేసి 108 వాహనానికి వెళ్లే విధంగా కృషి చేశారు. దీంతో 108లో వె ళ్తున్న బాధిత కుటుంబం 108 సిబ్బంది మాజీ మంత్రి జోగురామన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

14 వరకు జొన్న పంట కొనుగోళ్ల నిలిపివేత : గోలి స్వామి

బోథ్, మే 11(ఆంధ్రజ్యోతి): బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న జొన్న పంట కొనుగోళ్లను రెండు రోజుల పాటు నిలిపి వేస్తున్నట్లు సెంటర్ ఇన్‌చార్జీ గోలి స్వామి తెలిపారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేక పోవడంతో పాటు జొన్న పంట మార్కెట్‌కు అధికంగా రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. 14న షెడ్యూల్ ప్రకారం కొనుగోలు జరుగుతాయని తెలిపారు. రైతులు ఈ విషయంలో సహకరించాలని కోరారు.

నేడే మా భూమి రథయాత్ర సభ

● హాజరుకానున్న విశారదన్ మహారాజ్

ఇచ్చోడ, మే 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సోమవారం సాయంత్రం 6.30గంటలకి తెలంగాణ బీసీ,ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ఆధ్వర్యంలో లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర సభ ఉందని బీసీ ఎస్సీ, ఎస్టీ, జేఏసీ రాష్ట్ర నాయకులు అన్నెలలక్ష్మణ్ అన్నారు.ఆదివారం ఆయన ఇచ్చోడలో విలేకరులతో మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు అధికారాన్ని సాధించడమే కాకుండా అణగారిన పేద వర్గాలకు విద్య వైద్యం ఉపాధి భూమి ఇళ్లను ప్రభుత్వంతో కొట్లాడి సాధించేందుకే మా భూమి రథయాత్రను విశారదన్ మహారాజ్ చేపట్టినట్లుగా తెలిపారు.మా భూమి రథయాత్ర సారథి డాక్టర్ విశారదన్ మహారాజ్ ఈ సభకు హాజరవుతున్నట్లుగా పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు అగ్రకుల పేదలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. గ్రామ గ్రామాన నెలకొని ఉన్న ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కలెక్టర్‌తో ముఖ్యమంత్రితో పరిష్కరింప చేసేందుకు కూడా మా భూమి రథయాత్ర సాగిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ధర్మసమాజ్ పార్టీ నాయకులు పొనకంటి శేఖర్, అన్నెల చిన్న లక్ష్మణ్, శ్రీనివాస్, భూమన్న, పవన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అన్నెల లక్ష్మణ్

క్రీడల్లో గెలుపోటములు సహజం

● బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, మే 11(ఆంధ్రజ్యోతి): క్రీడల్లో గెలుపోటములు సహజమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని వడూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న వడూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ జరుగగా.. గెలుపొందిన జట్లకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, పోటాపోటీలు క్రీడలకే పరిమితమవ్వాలని, తరువాత అందరూ యువకులు కలిసిమెలసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

● బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

ఇచ్చోడ: మండలంలోని తలమద్రి గ్రామ మాజీ సర్పంచి నాగోరావ్, మాజీ ఉపసర్పంచి అడెళ్లుతో సహా వారి అనుచరులు దాదాపు 100 మంది గ్రామస్తులు ఆదివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌ని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తలమద్రి గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే 100 మందికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికార పీఠం ఎక్కిన కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, నాయకులు షాబీర్, పాండురంగ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



తలమద్రిలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో..

ప్రయాణ ప్రాంగణం లేక తప్పని ఇక్కట్లు

● ప్రయాణికులకు మర్రిచెట్టే ఆధారం ● తలమడుగు మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం హామీలకే పరిమితం

తలమడుగు, మే 11(ఆంధ్రజ్యోతి): తలమడుగు మండల కేంద్రంలో ప్రయాణ ప్రాంగణం లేక ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. బస్టాండ్ నిర్మాణ కోసం ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు హామీలు ఇస్తున్నారే తప్ప.. ఇప్పటి వరకు బస్టాండ్ నిర్మాణం కోసం ఎవరు పట్టించుకోవడం లేదని పలువురు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ గ్రామాల నుంచి ప్రతీరోజు వందల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు జరుపుతుంటారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన ప్రయాణికులు వివిధ గ్రామాలకు దూర ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సులకు వెళ్లేందుకు బస్టాండ్ ప్రాంతానికి వచ్చి చెట్ల కింద హోటళ్లో ప్రభుత్వ కార్యాలయంలో బస్సుల కోసం ఇతర వాహనాల కోసం గంటల తరబడి ఎదరు చూడవల్సిన పరిస్థితిలో ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా ప్రయాణికులు వానకు తడుస్తూ.. ఎండకు ఎండుతూ.. చెట్ల కిందనే బస్సుల కోసం ఎదరు చూడాల్సి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా మహిళలకు బస్టాండ్ ప్రాంతంలో మరుగుదొడ్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో బస్టాండ్ నిర్మాణం కోసం గ్రామస్థులు స్థలాన్ని కొనుగోలు చేసినప్పటికీ.. ఇప్పటి వరకు బస్టాండ్ నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు.



● మర్రి చెట్టు వద్ద నిలబడి బస్సుల కోసం ఎదురు చూస్తున్నారిలా..

అంతేకాకుండా, మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణ చేపట్టాలని పలుమార్లు గ్రామస్థులు సైతం ఇటు ప్రజా ప్రతినిధులకు, అటు అధికారులకు విన్నవించారు. కానీ హామీలు ఇస్తున్నారు తప్ప బస్టాండ్ నిర్మాణం కోసం ఎలాంటి నిధులు మంజూరు చేయలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని మండల వాసులు కోరుతున్నారు. అదే విధంగా మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలకు ఒకటే బస్సు నడవడంతో గ్రామీణ ప్రజలకు ఉన్నత చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులకు బస్సులు సరిపోవడం సరిపోక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి మరిన్ని బస్సుల సంఖ్య పెంచాలని గిరిజన వాసులు కోరుతున్నారు. అదే విధంగా మండల కేంద్రానికి ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బస్టాండ్ లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం..

: సునితారెడ్డి, ప్రయాణికురాలు, తలమడుగు

మండల కేంద్రంలో బస్టాండ్ లేక పోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నాము. వానకు తడుస్తూ ఎండకు ఎండుతు గంటల తరబడి బస్సుల కోసం చెట్ల కిందనే ఎదరు చూస్తున్నాం. ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తునప్పటికి సమయానికి బస్సులు రావడం లేదు మరిన్ని బస్సుల సంఖ్య పెంచాలి.



జాతుర్ పేర్స్‌పేన్ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీలు

ఆదివాసీల ఆత్మ బలమే పెర్స్‌పేన్ దేవతలు

నార్నూర్, మే 11(ఆంధ్రజ్యోతి): ఆచార పూర్వ సంస్కృతి కాలం నుంచి ఆదివాసీల ఆత్మ బలమే మా పెర్స్‌పేన్ దేవతలు అని కటోడా అర్జున్, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందుర్ సంతోష్ అన్నారు. ఆదివారం మండలంలోని ఖైర్దటవా గ్రామం జాతుర్ పెర్స్‌పేన్ ఉరేగింపు కార్యక్రమాన్ని పూజలు ఘనంగా జరుపుకున్నారు. మూడు రోజులు పాటు ప్రత్యేక పూజలు ఉంటాయి వారు తెలిపారు. గ్రామస్థులు కలిసికట్టుగా పదిహేను తుమ్ములు నిర్వహించారు. పర్స్ పెన్ బోజ్జు పటేల్, దేవారి మడావి బగువంత్ రావు, సీరియల్ దారియల్ సెలడ్ మియాడ్, చందు ఆనంద్ రావు, జగన్నాథ్, నాశ కేతా, తుకారాం పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పాయల శంకర్

ఆయుష్మాన్ భారత్‌ను పకడ్బందీగా అమలు చేయాలి : పాయల

ఆదిలాబాద్ రూరల్, మే 11(ఆంధ్రజ్యోతి): పేద ప్రజలకు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సకు అయ్యే పూర్తి ఖర్చు ప్రభుత్వమే భరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయల శంకర్ కోరారు. ఆదివారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఆయుష్మాన్ భారత్ రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సీఎంఆర్ఎఫ్ పరిమితిని పెంచాలని సూచించారు.

ఉట్నూర్‌లో వెన్నెల గద్దర్‌కు సన్మానం

ఉట్నూర్, మే 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్ కుమురంభీం జిల్లాలో పర్యటించి శనివారం రాత్రి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణక్క నివాసానికి చేరుకోవడంతో కాంగ్రెస్ నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సుగుణక్క కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గద్దర్ అభిమానులు ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుగుణక్క భుజంగరావు దంపతులు వెన్నెల గద్దర్‌ను ఘనంగా సన్మానించారు. గద్దర్ ఎన్నోసార్లు తమ అతిథ్యాన్ని స్వీకరించారని సుగుణక్క గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు న్నారు.



వెన్నెలను బొకేతో ఆహ్వానిస్తున్న ఆత్రం సుగుణ